## వంతెన ఎత్తు పెంచాల్సిందే..



ప్రజాపక్షం/అల్లాదుర్గం: వట్టిపల్లి వైపు నుండి వస్తున్న ఓ చెరుకు లారీ అల్లాదుర్గం మెట్టుగడ్డ బ్రిడ్జి కింద ఇరుక్కుపోయింది. డ్రైవర్ చాకచక్యంగా వాహనాన్ని వెనక్కి తీసుకొని యధావిధిగా అదే దారిన వెళ్లిపోయాడు. బ్రిడ్జి హైట్ చిన్నగా ఉండటం వల్ల ఇలా వాహనాలు ఇరుక్కుపోతున్నాయని హైవే అధికారులు బ్రిడ్జి హైట్ పెంచకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా హైవే అధికారులు బ్రిడ్జి హైట్ పెంచాలని స్థానికులు కోరుతున్నారు.


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

ఆదివారం | 23 నవంబరు, 2025 | పేజీలు : 08


## మహిళాభ్యున్నతికి సర్కార్ కృషి

### మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి



**ప్రజాపక్షం/గజ్వేల్:** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళాభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నట్లు మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి, కలెక్టర్ హైమావతి, డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, ఆర్డీవో చంద్రకళ, డిఆర్డిఓ జయదేవ్ ఆర్యలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ వారిని అన్ని రంగాల్లో బలోపేతం చేయడానికి, ఆర్థికంగా తీర్చిదిద్దడానికి వివిధ పథకాలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే మహిళలకు పెట్రోల్ బంకుల కేటాయింపు, స్కూల్ యూనిఫాం తయారీ, రూ. 28 కోట్ల వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజీ కింద రూ 600 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అంతేకాకుండా ఉచిత బస్సు కోసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేస్తుండగా, సన్నబియ్యం పంపిణీకి రూ.12 వేల కోట్లు మంజూరి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు ఇష్టమైన రంగులతో సిరిసిల్ల, కరీంనగర్ లలో నాణ్యమైన చీరలను తీర్చిదిద్ది అందిస్తుండగా, గజ్వేల్ నియోజకవర్గంలో 54 వేల చీరలు అందిస్తున్నట్లు తెలిపారు. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ సేవలు గుర్తు చేసుకుంటూ వారి పేరిట చీరలు ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎంతోకాలంగా ఎదురు చూసిన కొత్త రేషన్ కార్డులు అందిస్తుండగా, 200 యూనిట్ ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాలు పేద కుటుంబాలకు మేలు చేస్తుందని తెలిపారు.


## యోగా, వ్యాయామం తప్పనిసరి



### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి** : జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఆదేశానుసారం శనివారం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులకు జిల్లా పరేడ్ గ్రౌండ్స్ నందు వీక్లీ పరేడ్ నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఫిజికల్ పిట్నిస్ చాలా ముఖ్యమన్నారు. శారీరకంగా ,మానసికంగా ఫిట్ గా ఉన్నప్పుడే ఏలాంటి పరిస్థితులలోనైనా సమర్థవంతంగా విధులను నిర్వర్తించగలమన్నారు. జిల్లా ఆర్మ్డ్ సిబ్బందితో పాటు సివిల్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి రోజు యోగా ,వ్యయామం, చేస్తూ పిజికల్ ఫిట్‌నెస్ ను కాపాడుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది విది నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని తమ తమ స్టేషన్ పరిధిలో గల హిస్టరీ ఫీటర్ల గురించి పూర్తి అవగాహన కలిగి నిఘా ఉండాలని విలేజ్ విసిటింగ్‌లో భాగంగా మన చుట్లూ జరుగుతున్న ఆస్థి సంబందిత సైబర్ నేరాలు ,ఆన్లైన్ బిట్టింగ్స్ ట్రాపిక్ రూల్స్ , రోడ్డు ప్రమాదాలు గురించి ప్రజలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సిబ్బందికి వ్యక్తిగత సమస్యలు ఉన్న డ్యూటీ పరంగా ఏలాంటి సమస్య ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆర్ఐలు శ్రీనివాస్‌రావు, రాజశేఖర్ రెడ్డి డానియల్, ఆర్ఎస్ఐలు డ్రిల్ ఇన్స్ట్రక్టర్స్ తదితరులు ఉన్నారు.

## టెన్త్‌లో నూరుశాతం ఫలితాలకు కృషి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** 10వ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు, యుడైస్, ఆధార్, అపార్ జారీ, పాఠశాలల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లా 93.55 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచడానికి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు ప్రస్తుతం 68.30 శాతం మాత్రమే ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు తక్కువగా ఉంటే విద్యార్థుల హాజరు ఎలా పెరుగుతుందని అని ప్రశ్నించారు. విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు 62 శాతంగా ఉండటంతో, దీన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ స్థాయి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, వివరాలను తప్పనిసరిగా పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.

## టోకెన్ల కోసం పడిగాపులు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:**మండల కేంద్రం లోని కొత్తవాడ ఐకేపీ కొనుగోలు కేంద్రాలలో గత నాలుగు రోజుల క్రితం వడ్లు కాంటచేసి లారీలో లోడ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు హమాలీ కార్మికుడు ఉప్పుల రవి జారిపడి తీవ్ర గాయాలు కా గా ఆసుపత్రికి తరలించారు. రవికి న్యాయం చేసే వరకు కాంట చేయమని అధికారులను హమాలీ కార్మికులు కోరారు. సరిపోను స్థలం లేక అన్నదాతలు ఇబ్బందులకు గురవుతున్నారు. టోకెన్లు వచ్చి పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేధనవ్యక్తంచేశారు. అధికారులు చొరవ చూపి రైతులకు న్యాయం చేయాలన్నారు.



## స్థానిక ఎన్నికలపై పునరాలోచించండి

### బిసిహక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని, బిసిలకు 42 శాతం రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ కల్పించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి బిసిలకు చేసిన వాగ్దానాన్ని తుంగలో తొక్కి రిజర్వేషన్లు 50శాతం మించకుండా జీవో నెంబర్ 46 విడుదల చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ ప్రకటించి, శాసనసభలో బిసిలకు విద్యా, ఉద్యోగ రంగాలలో స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపించింది. బిసిలను మభ్యపెట్టడానికేనా అని ప్రశ్నించారు. ప్రధానమంత్రి పై ఒత్తిడి తేవడానికి అన్ని రాజకీయ పార్టీల బిసి సంఘాల ప్రతినిధులతో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తామన్న ముఖ్యమంత్రి మాట తప్పడంలో అంతర్యం ఏమిటో తెలిసిందేనన్నారు. శాసనసభలో బలపరిచిన బిజెపి, కేంద్రంలో వ్యతిరేకించడం దాని నైజాన్ని తెలియజేస్తున్నదన్నారు. బిసిల డిమాండ్స్ ను పైకి బలపరుస్తున్నట్లు ప్రకటిస్తూనే రాజకీయ పార్టీల అధిపత్య కులాల నాయకులు బిసిల రిజర్వేషన్లు పెంచకుండా కుట్రలు చేస్తున్నారన్నారు.

## దశదిన కార్యక్రమములో పాల్గొన్న భూక్య జంపన్న

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలోని కర్లపల్లి గ్రామ వాస్తవ్యులు బిఆర్ఎస్ నాయకులు కీర్తిశేషులు ఈక హనుమంతు ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు ఈ రోజు కీశే ఈ కహనుమంతు గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని జిత్రపటానికి నివాళులు అర్పించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకవత్ నర్సింహ నాయక్ జిల్లా నాయకులు పీన్నింటి మధుసూదన్ రెడ్డి మాజీ సర్పంచ్ ఈక అంజిబాబు రాంచందర్ లకావత్ చందులాల్ రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు నరేందర్ అజీజ్ మల్లేష్ నాయక్ వెంకన్న రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ములుగు:** గోవిందరావుపేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా 283 సంఘాలకు ఇరువై తొమ్మిది కోట్ల ఎనబై ఆరు లక్షల యాబై వేల రూపాయలు, వెంకటాపూర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ ద్వారా 195 సంఘాలకు ఇరవై ఆరు కోట్ల యాబై లక్షల రూపాయల రుణాలను రైతు వేదికలలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క శనివారం పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డిఆర్‌డిఓ శ్రీనివాస్‌రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్ విభాగం మరింత బలోపేతం

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నేరానికి సంబంధించి సంఘటన స్థలంలో నిందితులను గుర్తించడంతో పాటు సాక్ష్యాధారాలను సేకరించే ఫోరెన్సిక్ విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతనంగా మొబైల్ ఫోరెన్సిక్ రెండవ వాహనాన్ని అందజేసారు. ఈ వాహనాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ శనివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో వున్న పరిజ్ఞానాన్ని వినియోగించుకొని.ఈ కార్యక్రమం డిసిపి అంకిత్ కుమార్,గుణ శేఖర్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్, శ్రీనివాస్ తో పాటు ఏసీపీలు, ఆర్. ఐలు, ఫింగర్ ప్రింట్ ఇన్స్‌స్పెక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినయ్ భాస్కర్ ప్రోద్బలంతోనే నాయినిపై విమర్శలు




**ప్రజాపక్షం/హనుమకొండ:** మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ప్రోద్బలంతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు అన్నారు. శనివారం హనుమకొండ డీసీసీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, కార్పొరేటర్ పోతుల శ్రీమాన్,డాక్టర్ సెల్ చైర్మన్ శ్రవణ్ కుమార్,సీనియర్ నాయకులు ఎం వి రాజు,తాళ్లపెల్లి రవీందర్,మేరీ,డివిజన్ అధ్యక్షులు తాళ్లపెల్లి సుధాకర్, సంగీత్, సుకన్య,శ్వేత,అనిత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోడ డిన్న, పోతుల శ్రీమాన్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిపై దళిత సోదరులను రెచ్చగొట్టి మరి పనిగట్టుకుని పంపించిన మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు ముందుగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మీరు నిండు నూరేళ్లు ఇలానే పుట్టిన రోజు వేడుకలో ఇంట్లో కుటుంబంతో జరుపుకోవాలని కోరారు.మొన్న జరిగిన మొత్తం తంతులో మాజీ ఎమ్మెల్యే హస్తం ఉన్నదనే విషయం స్పష్టం అవుతుందన్నారు.నువ్వు విసిరిన సవాల్ ని మొగుడిలా మొనగాడిలా స్వీకరించి ఒక్కడే బస్ట్ స్టేషన్ కి వెళ్లి గంటల వ్యవధిలో ఉన్నాడని, స్థానికంగా ఉన్న చిరువ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నరని అన్నారు.తమ దళిత సోదరులను నీ అవార్డ్స్ రాజకీయం కోసం వాడుకోవడం సిగ్గుచేటు అని, పదేళ్ల మీ పాలనలో దళిత నేత రాజయ్యని ఉప ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించడానికి గల కారణాలు ఇప్పటికీ చెప్పలేదు అని అన్నారు.రాజయ్య ఉన్నత స్థాయిలో ఉండకూడదనే ఉద్దేశంతో గద్దెదింపిన నాయకులకు దళితులు వత్తాసు పలకడం సబబు కాదన్నారు.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌ంటే మాకు మిక్కిలి గౌరవం అని, వారి స్వేరో సేవల్లో మేము కూడా భాగస్వామ్యం అయ్యామని అన్నారు. గతంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే గా పోటీచేస్తే ఒక దళితబిడ్డ అసెంబ్లీ కి రావద్దని కుట్రలు పన్నింది బిఆర్ఎస్ పార్టీ అని, తమ వద్ద పూర్తి ఆధారాలున్నాయని, గతంలో దళిత ఉద్యమ నేతలకు కార్పొరేటర్ టికెట్ ఇవ్వాలంటే డబ్బులు అడిగిన చరిత్ర వినయ్ భాస్కర్ ది అని అన్నారు.కార్పోరేటర్ ఎన్నికల్లో డబ్బులు అడిగిన మాట వాస్తవం కాదా..దమ్ముంటే రా చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.కేటీఆర్ అహంకారపు రాజకీయా కోరల్లో చిక్కుకున్న ప్రవీణ్ ని చూస్తుంటే బాదేస్తుందన్నారు. తమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రవీణ్ కుమార్ ను అన్న మాటల్లో తప్పేముందని,మంచి వ్యక్తి చెడ్డ పార్టీలో ఉన్నారన్నమాట వాస్తవమేనని అన్నారు.

## మత్స్యకారులను సన్మానించిన మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు




**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా జిల్లా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షులు పులి రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన ముదిరాజ్ మత్స్యకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా వడ్డేపల్లిలోని 30 మంది ముదిరాజ్ మత్స్యకారులను మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గౌరవ సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్ మాట్లాడుతూ మత్స్యకారుల జీవన విధానం ప్రతిరోజు ఎంతో ప్రమాదకరమైన జీవన వ్యవస్థలో చేపలు పడుతున్నారని, దేశంలోని,రాష్ట్రంలోని ప్రభుత్వాలు ముదిరాజ్ మత్స్యకాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్,రాష్ట్ర సలహాదారులు పులి ప్రభాకర్ ముదిరాజ్, సీనియర్ నాయకులు మండల సమ్మయ్య ముదిరాజ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు పులి రాజేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు మట్టేపల్లి సాంబయ్య ముదిరాజ్, కార్యదర్శులు కేశబోయిన కోటేశ్వర రావు ముదిరాజ్, పల్లబోయిన సూర్య ప్రకాష్ ముదిరాజ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు బోడ రంజిత్ ముదిరాజ్, సన్మాన గ్రహీతలు మట్టేపల్లి శంకర్ ,మట్టేపల్లి నటరాజ్,మట్టేపల్లి సారయ్య,పాలు సంపత్, కేశబోయిన కోటేశ్వర్,గుండా నర్సయ్య,మట్టేపల్లి రమేష్, మట్టేపల్లి మధుకర్, గిరబోయిన రవి,బండి రవి,కలబోయిన క్రాంతి కుమార్,బలుసుగురి కిరణ్,మట్టేపల్లి రామ్ శంకర్, ఉచిత కర్ణాకర్,ఉచిత కుమార స్వామి పాల్గొన్నారు.

## నేడే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

**ప్రజాపక్షం/కేయూక్యాంపస్:** హన్మకొండ నయీమ్ నగర్‌లోని మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఆదివారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నట్లు కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ రోజు దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిమొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్, రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. కావున ఈ మంచి అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మోషన్ టాలెం ట్ టెస్ట్ వ్రాసే విద్యార్థులు నేరుగా ఈ రోజు ఉదయం 9 గంటల వరకు మోషన్ ఐఐటీ, నీట్ ఇన్స్టిట్యూట్ న యీమ్ నగర్, హన్మకొండ వద్దకు రాగాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు.

## ఘనంగా దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** పశ్చిమ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా 5వ డివిజన్ అధ్యక్షుడు పున్నం చందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఐదు డివిజన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు పున్నం చందర్ మాట్లాడుతూ మాజీ శాసనసభ్యుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆయురారోగ్యాలతో ఉన్నతం పదవుల్లో ఉండాలని ప్రజలకు ఎప్పుడు ప్రజా సమస్యల పైన పోరాడుతూ నిరంతరం ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పండగ సాగర్, తాడిశెట్టి రాము,అరవింద్, ప్రభాకర్, దాసరి సమ్మన్న, గొర్రె విజయ్, లింగాల జనార్ధన్, రమేష్, నాయక్, రఘు, నారాయణగిరి,రాజు, మూల ప్రభాకర్, లా లు, మహిళా అధ్యక్షురాలు లతా,శ్రీముఖి, మౌనిక, శ్రీలత, రామ,నిహారిక, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ప్రకృతి పట్ల అవగాహన పెంచేదే కలివి వనం

**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** విద్యార్థులకు విద్యతో పాటు ప్రకృతి పట్ల అవగాహన పెంచి చిన్ననాటి నుండి చెట్లను నాటడమే గాక వాటిని పరిరక్షణ చేసే బాధ్యత కూడా వారిదేనని, వనాలు మన పాలిట వరాలు అనే సందేశాన్ని ఇచ్చే చిత్రమే కలివి వనంఅని ప్రముఖ సామాజికవేత్త, ప్రకృతి ప్రేమికులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు. రసాయనాలు వాడి పండించిన పంటలు మానవ శరీరానికి హానిక చేస్తాయని అదే సేంద్రియ పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని చేయాలని సందేశాన్ని కూడా దర్శకులు అద్దం పట్టేలా చిత్రంలో చూపించాలని, వనాల్ని పెంచడమే కాక వాటిని రక్షించుకునే బాధ్యత కూడా ప్రజలందరి పై ఉందని చిత్రంలో అద్భుతంగా చిత్రీకరించాలని, ఇందులో నటించిన బాల నటుల నటన అద్భుతంగా ఉందని ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూసి ప్రోత్సహించాలని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీపై ఈ చిత్రాన్ని ప్రదర్శించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కాకతీయ ఆయుర్వేద ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:** ఆరోగ్యకరమైన జీవనానికి సహజ వైద్యం ప్రాధాన్యతను చాటిచెబుతూ, కాకతీయ ఆయుర్వేదిక్, ఫిజియోథెరపీ సెంటర్ ఆధ్వర్యంలో (శుక్రవారం) బాలసముద్రంలోని ఏకశిల పార్కులో ఉచిత ఆయుర్వేద హెల్త్ క్యాంప్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరం నిర్వహణలో స్థానిక వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చురుకైన పాత్ర పోషించారు.నిత్యం ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఈ శిబిరం విజయవంతం కావడానికి తమ సహకారాన్ని అందించారు. శిబిరం నిర్వహణ, రోగులకు సహాయం చేయడంలో వారు కీలకంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రాజిరెడ్డి, రమేష్, వెంకట్ రంజిత్ సోమయ్య తదితర వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని,కళ్యాణ్‌కు, సెంటర్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

**డాక్టర్ పి. కళ్యాణ్ సేవలు, ఉచిత పరీక్షలు**

సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ మరియు పంచకర్మ స్పెషలిస్ట్ అయిన డాక్టర్ పి. కళ్యాణ్ ( ఎండి ఆయుర్వేద) రోగులను పరీక్షించారు. ఉచితంగా షుగర్ మరియు బీపీ (రక్తపోటు) పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. వందలాది మంది ప్రజలు ఈ సేవలను వినియోగించుకున్నారు.కాకతీయ ఆయుర్వేదిక్ సెంటర్ నిర్వాహకులు మాట్లాడుతూ మా లక్ష్యం కేవలం చికిత్స అందించడం కాదు, ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల అవగాహన పెంచడం,వాకర్స్ అసోసియేషన్ అందించిన సహకారం మరువలేనిది అని అన్నారు.

## ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి




**ప్రజాపక్షం/వెంకటాపూర్:** ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. శనివారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు.పోక్సో చట్టం గురించి, విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి, బాల్యవివాహ నిరోధక చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. యువత మత్తుకు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ చందర్, జూనియర్ లెక్చరర్స్ బి చరణ్, ఎం గోవర్ధన్,కిరణ్ కుమార్, సుస్మిత, లక్ష్మి నారాయణ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/జనగామ:** కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అండగా ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యులు చామల కిరన్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం జనగామలోని ఓంసాయి గార్డెన్‌లో మహిళల ఉన్నతితెలంగాణ ప్రగతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చామల కిరన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళల్ని గుర్తించి ఉచిత బస్సు ప్రయాణం, వంటగ్యాస్‌పై 500 సబ్సిడీ ఇవ్వడంతో పాటు వ్యాపార రంగాల్లోనూ మహిళ్ని గుర్తించడం జరుగుతుందన్నారు. పెట్రోల్ బంక్‌లు, వనిత టీ స్టాల్స్, ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్లు, బస్సులు ఇవ్వడం జరుగుతుంద



న్నారు. మహిళల్ని కోటీశ్వరుల్ని చేయాలనే ఆలోచనతో వడ్డీ లేని రుణాలు, పాడిగేదెలు వంటివి అందజేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఒక గుర్తింపు అంటు వచ్చిందని, వారికి ప్రతి ఏటా ఇస్తున్నాట్లుగానే చీరలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాకారాల్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా రాణించాలని కోరారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో మహిళలి గతంలో నుండే గుర్తిస్తున్నామని, పండగలకు చీరలు అందించేవారమన్నారు. కొంత ఆలస్యం అయినా ప్రస్తుతం ప్రభుత్వం చీరలు పంపణీ చేయడం అభినందనీయమన్నారు. మహిళా గ్రూపులలో ఉన్న వారికే కాకుండా మహిళలు అందరికి చీరలు అందజేయాలన్నారు. ఈ సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్షాలోం, డిఆర్‌డిఓ పిడి వసంత, నూరోద్దీన్, ఆర్‌టిఎ సభ్యులు అభిగౌడ్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోకల జమున, పిఎసిఎస్ ఛైర్మన్ మహేందర్‌రెడ్డి, సభ్యులు వంగాల మల్లారెడ్డి, మేకల కళింగరాజుతో పాటు డిఆర్‌డిఎ అధికారులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌ల నోటిఫికేషన్ వెంటనే రద్దుచేయాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** కార్మిక హక్కుల హరించే నాలుగు లేబర్ కోడ్ల అమలుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియూ ఆధ్వర్యంలో పసర లో నోటిఫికేషన్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ 2020 కరోనా టైంలో 29కార్మిక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేపి కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్ పారిశ్రామిక సంబంధాల కోడ్ సామాజిక భద్రత కోడ్ వృత్తి పరమైన భద్రత ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్ అనే నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకొచ్చింది ఈ లేబర్ కోడ్లను సిఐటియు సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నది అని అన్నారు ఇప్పుడున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కొత్తగా లేబర్ కోడ్‌లలో కార్మిక సంక్షేమాన్ని విస్మరించి పెట్టుబడిదారుల కొన్ని సంవత్సరాల క్రితం కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేయడం బిజెపి యొక్క ఫాసిస్ట్ నియంతృత్వ పోకడలకు తార్కాణం అన్నారు ఈ లేబర్ కోడ్‌లు 2020లో నే వచ్చినప్పటికీ కార్మికుల దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు ఆందోళన పోరాటాల ఫలితంగా ఇన్ని సంవత్సరాలు అమలు చేయడానికి వెనుకాడిన ప్రభుత్వం ఇప్పుడు బరితెగించిన బీహార్ ఎన్నికల తర్వాత అమలుకు నోటిఫికేషన్ ఇవ్వడం దుర్మార్గం అన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక విధులకు విధానాలకు వ్యతిరేకంగా రాబోయే కాలంలో సమరశీల ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోమ మల్లారెడ్డి నాగరాజు మురళి విజయ కుమారి రాజు సంపత్ రవి అశోక్ భాగ్యమ్మ సమ్మక్క సారమ్మ శ్రీను రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ చేయూత

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన నిరుపేద మంద ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందింది. శనివారం బాధిత కుటుంబాన్ని రాయపర్తి పీఏసీఎస్ ఛైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి పరామర్శించారు. అనంతరం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పంపించిన 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాను మృతురాలి కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో పా ము మనోహర్, సదా శ్రీనివాస్, పోలెపాక బిక్షపతి, పోలెపాక మారయ్య, గిద్దె యాకయ్య, రాజు, మంద నర్సయ్య, కందుకూరి వెంకన్న, కందుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ దినోత్సవంలో బహుజనులు పాల్గొనాలి

**ప్రజాపక్షం/నర్సంపేట:** రాజ్యాంగ పరిషత్తు ద్వారా అంబేద్కర్ నాయకత్వాన ఏర్పడిన రాజ్యాంగ రచనా కమిటీ రచించిన రాజ్యాంగాన్ని నవంబర్ 261949 రాజ్యాంగ సభ ఆమోదించిన రోజని బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధానకార్యదర్శి కుమారస్వామి అన్నారు. మాజీ ఎంపిటిసి వైనాల వీరస్వామి అధ్యక్షతన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన సమావేశంలో తెలంగాణ దళిత విద్యా వంతుల వేదిక జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, కుమారస్వామిలు మాట్లాడుతూ ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో సమానత్వం కోసం రాసుకున్న రాజ్యాంగం మౌళిక సూత్రాలను అనుసరించి పాలన చేయవలసిన పాలకులు,



రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు పాటించకుండా, రాజ్యాంగం సూత్రాలు, విలువలు ప్రజలకు తెలియచేయకుండా, సంక్షేమం పేరుతో ఓట్ల తాయిలాలు మాత్రమే అందిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీలైన ఉత్పత్తి వర్గాలు, కులాలకు రాజ్యాంగ ఫలాలు అందకుండా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మనుగొండ సూర్య పవన్, కనకం భరద్వాజలు తదితరులు పాల్గొన్నారు

# కన్నుల పండువగా గౌరీనక్తమి ఉత్సవాలు



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**వరంగల్ నగరంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆకారపు వారి గుడి స్టేషన్ రోడ్డు వరంగల్ శుక్రవారం రోజున గౌరీ నక్తమి అమ్మవారికి ఉదయం నుండి మహిళలు ఒడి బియ్యం పోశారు. కాశీ విశ్వేశ్వత స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం జరిగింది. దీంట్లో భక్తులు స్వయంగా పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు మహిళలు కైలాస గౌరీ నోచుకున్నారు. 15 వందల మంది సుమంగళిలు ఈ యొక్క వ్రతంలో పాల్గొని పసుపు, కుంకుమ తీసుకొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. సాయంత్రం 6 గంటలకు మహిళలు లలితా పారాయణం ఖడ్గమాల త్రిశతి మొదలైనవి పారాయణం చేస్తూ కుంకుమార్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు లంకా శివకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ ఆకార హరీష్ కుమార్, ఆలయ ఈవోపి కిషన్ రావు, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

# రాష్ట్ర ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

ప్రజాపక్షం/ నర్సంపేట : తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మూడు సంవత్సరాల సంబరాలు పేరుతో ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు చిర్ర సూర్యం లు అన్నారు. నర్సంపేట పట్టణంలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. పెన్షన్స్ పెంచకపోవడం, సబ్సిడీ గ్యాస్ అమలు చేయకపోవడం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. గత సంవత్సరం వరి రైతులకు క్వింటాలకు రూ. 500 బోనస్ ఇవ్వటంలో ప్రభుత్వ విఫలమైందన్నారు. 3సంవత్సరాల సంబరాల పేరుతో ప్రజాధనాన్నివిచల విడిగా ఖర్చు చేయకుండా ఇచ్చిన హామీల అమలు కోసం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. నవంబర్ 24న రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాకు పిలిపివ్వడం జరిగిందన్నారు. ఈ ధర్నా జయప్రదానికి వివిధ వర్గాల ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డురి రాజు, డివిజన్ నాయకులు దార లింగయ్య, కత్తుల కొమురయ్య, మనోహర్, భిక్సమ్, తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీని ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం సరికాదు

**ప్రజాపక్షం/నర్సంపేట:**ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి , కేవలం ఫీజుల దోపిడిని ధ్యేయంగా పెట్టుకున్న కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ దోపిడీకి వి ద్యార్థి సంఘాల నేతలు అడ్డుగా ఉన్నారని, ప్రభుత్వ వి ద్యా శాఖ అధికారులు, పోలీసులతో మీలాఖత్ అయి అ క్రమంగా అరెస్టు చేయడం, విద్యార్థి నేతలపై చేయి చే సుకోవడం సరైన తీరు కాదని ఎంసిపిఐ(యు) నర్సంపే ట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడి అరికట్టాలని , నిబంధనలు పాటించని విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని శాంతియుతంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీస్ కు వినతి పత్రం ఇవ్వడానికి వెళ్లిన వామపక్ష విద్యార్థి నాయకులను వందలాది స్కూళ్లు ఒకే బ్రాంచ్ తో రెండు మూడు స్కూల్స్ నడుపుతున్నారని, వారి మీద చర్యలు తీసుకోవాలని విద్యాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదన్నారు. ముడుపులు అందుకున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోకపోగా, ప్రశ్నించిన విద్యార్థి నేతలపై దాడు లుచేస్తూ దోపిడిని మరింత తీవ్రతరం చేస్తున్నామన్నారు .

# ప్రజా చైతన్యమే కళాకారుల ధ్యేయంగా పనిచేయాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**అణగరిన వర్గాల చైతన్య కోసం కథాకారులు కృషి చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ అన్నారు శనివారం పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ములుగు డివిజన్ స్థాయి శిక్షణ తరగతులు గుగ్గిళ్ళ దేవయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కల కాసుల కోసం కాదు కల ప్రజల కోసం ఉపయోగపడాలని అన్నారు అనేక ఉద్యమాలు కళారుపాల ద్వారానే ఉద్భవించాయని ఆయన తెలిపారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసు కెళ్లడం కోసం కళ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు కళాకారులు తమ కళారూపాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క సైదులు పొదిల్ల చిట్టిబాబు మురళి ప్రవీణ్ నాగరాజు కవిత సువర్ణ రాజు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు,


# ములుగులో వందేమాతరం గేయాలాపన

**ప్రజాపక్షం/ములుగు:**వందేమాతరం ఉత్సవ కార్యక్రమంలో భాగంగా వందేమాతరం కార్యక్రమాల జిల్లా కన్వీనర్ జాడి వెంకట్ ఆధ్వర్యంలో బంకించంద్ర చటర్జీ రచించిన జాతీయ గీతం వందేమాతరం గేయాన్ని 300 విద్యార్థులు 100 మంది యువకులతో కలిసి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ వందేమాతర జాతీయ గేయానికి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా 2025 నవంబర్ 7 నుండి సంవత్సరం పాటు భారత కేంద్ర ప్రభుత్వం వందేమాతరం ఉత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వందేమాతర గీతాలాపనతో గళమెత్తిన యావద్దేశం దేశ ప్రజలలో వందేమాతరం గేయం స్ఫూర్తితో బ్రిటిష్ వలసవాదుల తరిమికొట్టడానికి యావత్ భారతదేశ ప్రజల చైతన్యానికి ఇదొక మంత్రంలా పనిచేసిందని అన్నారు. ఆనాడు స్వాతంత్ర్య సమరానికి దేశవ్యాప్తంగా వందేమాతరం స్ఫూర్తిదాయక గేయంగా నిలిచి ప్రజందరికి హృదయాలలో నిలిచి పోరాట ప్రతిమను నిలిపిందన్నారు. వందేమాతరం అంటే ఒక ప్రార్థనగా భావిస్తామని, భారతదేశాన్ని మేల్కొని మేల్కొల్పిన తొలి మంత్రం వందేమాతరం గేయమని, అన్ని వర్గాల ప్రజలకు ఐక్యం చేసిన ఘనత వందేమాతరం సొంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీర క్రిష్ణవేణి నాయక్, భూక్య జవహర్‌లాల్, నగరపు రమేష్, కార్యక్రమ కోకన్వీనర్లు బైకాని మహేందర్, అల్లే శోభన్, గుగులోతు స్వరూప, జినుకల కృష్ణాకర్ రావు, చందాజ్యోతి, మండల లవన్, నాగరాజు, ఎస్ విశ్వనాథ్, కొత్త సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఎఇగా బాధ్యతలు చేపట్టిన శ్రీధర్

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల విద్యుత్ ఏఈగా కుంట శ్రీధర్ శనివారం రాయపర్తిలోని విద్యుత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏఈ రవళి సెలవులపై వెళ్లగా శ్రీధర్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను అధికారులు, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం ఏఈ అశ్విన్, సబ్ ఇంజినీర్ తాజుద్దీన్, విక్రమ్, ఎస్ఎల్ఐబీ రాజయ్య, ఎల్ఐ కిషన్, లైన్ మెన్ వెంకన్న, ప్రభాకర్, రవీందర్, భీమ, ప్రవీణ్, మహేష్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పోటీలకు ఎంపికైన సెయింట్ మేరీస్ విద్యార్థులు



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులు హర్షవర్ధన్, శివ, మాధవ్ ఇటీవల జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి పోటీల్లో ప్రథమ స్థానం సాధించి జిల్లాస్థాయికి ఎంపికైటన్లు పాఠశాల కరస్పాండెంట్ శిబ్‌పాల్ తెలిపారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని తాజా మాజీ సర్పంచ్ పెద్దపులి రవి పేర్కొన్నారు. గ్రామానికి సంబంధించి అంగన్‌వాడీ భవన నిర్మాణానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 8లక్షలు, అదనంగా ఎంపీ నిధుల నుంచి రూ. 4లక్షలు కేటాయించడం జరిగిందని, అదేవిధంగా గ్రామంలో సీసీ రోడ్లకు రూ. 5లక్షలు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఎంపీ రఘునందన్‌రావు చేతులమీదుగా శ్రీనివాస్ గౌడ్‌కు అందజేయడం జరిగిందన్నారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎంపీ రఘునందన్‌రావుకు, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, సుదర్శన్, కిషోర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా లకావత్ ధన్వంతి



ప్రజాపక్షం/జనగామ : జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా లకావత్ ధన్వంతి నియమితులయ్యారు. తెలంగాణలోని 36 ప్రాంతాలకు జిల్లా అధ్యక్షులను నియమిస్తూ కేసీ వేణుగోపాల్ జాబితాను విడుదల చేశారు. కాగా జనగామ జిల్లా అధ్యక్షురాలిగా లకావత్ ధన్వంతి నియమించారు. లకావత్ ధన్వంతి 2008 నుండి 2013 వరకు జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేశారు. జనగామ జిల్లాలోని దేవరుప్పుల ప్రాంతానికి చెందిన ధన్వంతి రాజకీయాలలో అంత పట్టున్న వ్యక్తి. జిల్లా అధ్యక్ష పదవి కోసం కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, ఝాన్సిరెడ్డి, జంగా రాఘవరెడ్డి, లకావత్ ధన్వంతితోపాటు పలువురు పోటీ పడగా లకావత్ ధన్వంతిని నియమించారు. శుక్రవారం రాత్రి వరకు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి పేరు బలంగా వినిపించగా శనివారం ధన్వంతి పేరును ప్రకటించారు. కాగా మరికొందరు ఆశావహులలో నిరుత్సాహం నెలకొంది. ఒక మహిళా నేతగా పార్టీని

# అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం



ప్రజాపక్షం/ నర్సంపేట : అంగన్వాడీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి అన్నారు. నర్సంపేట పట్టణం లోని నర్సంపేట4 అంగన్వాడీ కేంద్రం లో స్థానిక అంగన్వాడీ టీచర్ నల్లా భారతి ఆధ్వర్యంలో శనివారం ఈసిసిఈ డే నిర్వహించారు. ఈ సందర్భం గా నల్లా భారతి మాట్లాడుతూ ఉదయం 9 గంటలనుండి సాయంత్రం 4 గంటలవరకు ఆట పాటల అంగన్వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ను అందిస్తున్నామని, అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్ గౌసియా, ఆయా సునీత, ప్రీ స్కూల్ పిల్లల పేరెంట్స్ శ్రీకళ, కవిత, శ్రీలత, అనూష, స్పందన, మానస, సుష్మిత, ఆసిఫా, సాజియా పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మితేనే మద్దతుధర



ప్రజాపక్షం / నర్సంపేట : రైతులు కొనుగోలు కేంద్రంలను సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామంలో మహిళాసంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ని శనివారం ప్రారంభించారు. ఈకార్యక్రమంలో నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్, నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, అయిలోని, అశోక్, కత్తి రాజు, కత్తి వేణు విక్రమ్, ప్రభుత్వ అధికారులు మహిళా సంఘం నాయకురాలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి



ప్రజాపక్షం/ నర్సంపేట(నల్లబెల్లి): నల్లబెల్లి మండలంలో మౌళిక సమస్యల పరిష్కరించాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, బిసిహక్కులసాధనసమితి, కాంగ్రెస్, మండల నాయకులుకోల లింగయ్య, వైనాల వీరాస్వామి, బత్తిని మల్లయ్య, టివివివి జిల్లా కార్యదర్శి భట్టు సాంబయ్య అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలో పేరుకుపోయిన మౌళిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సంతకాల సేకరణతో కూడిన మెమోరాండాన్ని శనివారం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నల్లబెల్లిలో పేరుకుపోయిన సమస్యలను ఎంఎల్ ఏ కు వివరించగా త్వరలో సంత, విద్యుత్ స్తంభాల సమస్యలను మొదట పరిష్కరిస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం మెయిన్ రోడ్డు పొడవునా డ్రైనేజీ సిస్టం, అంతర్గత సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రౌండ్ సిసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## మహిళల ఆత్మగౌరవం రక్షణే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాపక్షం/నెక్కొండ: మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం ప్రభుత్వ మొదటి బాధ్యతగా ఉందని నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి చెప్పారు. నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఇందిరా చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళల గౌరవం కోసం స్పష్టమైన అజెండాతో అడుగులు వేస్తున్న నాయకత్వం ప్రస్తుతం సిఎం రేవంత్ రెడ్డిదేనన్నారు. మహిళల సమస్యలు, వారి అవసరాలు, వారి భద్రత గురించి ఇంత బహిరంగంగా మాట్లాడిన ప్రభుత్వం ఎప్పుడూలేదనిపేర్కొన్నారు.మహిళల అభివృద్ధి, స్వయం సమర్థత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు భవిష్యత్తు తరాలకు బాటలు వేస్తాయని ఎంఎల్ఏ తెలిపారు. కుటుంబానికే కేంద్ర బిందువైన మహిళ గౌరవంగా జీవించాలనే సంకల్పంతో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. 39 గ్రామ పంచాయతీలలోని మండలంలోని 1271 సంఘాలలోని 13,195 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. నెక్కొండ పంచాయతీ ప్రత్యేక అధికారి, తహసీల్దారు రాజకుమార్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గుండెబోయిన రజిత, ఏపిఎం కిరణ్, పూర్వ ఏపిఎం శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం, మహిళా సంఘాల ప్రతినిధులు మూసిన అరుణ, ఈదునూరి వెంకటరమణ, పెండ్యాల శ్రీలేఖ, సతీష్, సిసి రవి స్వామి, టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, రామలింగేశ్వర ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## జెఏసి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ప్రజాపక్షం/ భీమదేవరపల్లి : భీమదేవరపల్లి మండలం ఎస్ ఆర్ టీ కళాశాలలో హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు భారత రాజ్యాంగం విశిష్టతపై వ్యాసరచన పోటీలు శనివారం నిర్వహించారు. హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మి రెడ్డి, కోఆర్డినేటర్ దేగల సారయ్య ఆధ్వర్యంలో ఈనెల 26న ప్రతిభ చూపిన విద్యార్థులకు అతిథులచే బహుమతి ప్రదానం ఉంటుందని జేఏసీ వ్యాసరచన పోటీల నిర్వాహకులు బేరే యాదగిరి, గాంధ్ల పద్మ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎదులాపురం మొగిలి, జెఎసి నాయకులు దస్తరి ఉమామహేశ్వర్, చుంచు ఐలయ్య, తాళ్లపల్లి ఆశీర్వాదం, సింధు, కుమార స్వామి, ప్రభాకర్ పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వల్లే నష్టం



ప్రజాపక్షం/భీమదేవరపల్లి: భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన గిరబోయిన వెంకట్రాజం అనే పాడి రైతుకు చెందిన పాడి గేదె ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది. దీని విలువ సుమారు రూ.1,20, 000 ఉంటుందని, తాము జీవనోపాధి కోల్పోయామని పాడి రైతు, అతని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. విద్యుత్ శాఖ రైతుకు సహాయాన్ని అందించాలని, విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లనే ఇలా జరుగుతున్నాయని పలువురు రైతులు పేర్కొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



ప్రజాపక్షం/రామాయంపేట: అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ మెదక్ అసెంబ్లీ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. మండల పరిదిలోని జాన్సీ లింగాపూర్ గ్రామానికి చెందిన పల్లె రాములు అనారోగ్యంతో శనివారం మృతిచెందాడు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న తిరుపతిరెడ్డి తన కార్యకర్తల ద్వారా బాధిత కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో రైతుబంధు మాజీ మండల అధ్యక్షులు బానప్పగారి నర్సారెడ్డి, దిడ్డి రాజు, తుడుం శ్రీనివాస్, మదూరి రత్నం, సొల్మన్, లైన్‌మెన్ రత్నంతో పాటు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులు నివాళి

ప్రజాపక్షం/దేవరుప్పుల:పాలకుర్తి నియోజకవర ఎమ్మెల్యే మామిడాల యశస్విని, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సి రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో మండలంలోని బంజర గ్రామానికి చెందిన ధరావత్ సీతమ్మ శుక్రవారం మృతిచెందగా శనివారం వారింటికి వెళ్లి ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాయకులు నాగరాజు, వీరస్వామి, పాండు, కృష్ణ, వెంకన్న, యాకస్వామి, రామచంద్రు, నరేందర్, నిఖిల్, పరందం, తదితరులు పాల్గొన్నారు.

## మారేడుమిల్లి ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరిపించాలి

ప్రజాపక్షం/ వరంగల్ : ఈనెల 18, 19 తేదీలలో మారేడుమిల్లి అడవుల్లో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చే విచారణ జరిపించాలని న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆ పార్టీ నాయకులు శనివారం కాశిబుగ్గ జంక్షన్ లో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ, అమిత్ షా ల ప్రభుత్వం మధ్యభారతంలో హత్యాకాండ చేస్తున్నదని విమర్శించారు. కేంద్రంలోనిమోదీ ప్రభుత్వం, చంద్రబాబు ప్రభుత్వం నిరాయుధులుగాఉన్న మావోయిస్టు పార్టీ నాయకులు హిడ్మా, టెక్ శంకర్ తో పాటు 13 మందిని అరెస్టు చేసి అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో బూటకపు ఎన్‌కౌంటర్‌లో చంపేశారని ఆరోపించారు. అడవి ప్రాంతంలో ఉన్న ఖనిజ, సహజ సంపదలను సామ్రాజ్యవాద బహుళజాతి సంస్థలకు, దేశ బడా కార్పొరేట్లకు అప్పగించడం కోసమే ఈ నరమేధాన్ని చేస్తున్నదన్నారు. ఆపరేషన్ కగార్ ను ఆపేయాలని మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఐఎఫ్‌టియు జిల్లా సహాయ కార్యదర్శి బండి కుమార్, పిడిఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుర్రం అజయ్, మరి మహేష్, పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గంగ్రాతి హరిబాబు, కరుణాకర్, చేరాలు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో మహిళలు భాగస్వాములు కావాలి

**ప్రజాపక్షం/ధర్మసాగర్/వేలేరు :** రాష్ట్రంలో మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ధర్మసాగర్,వేలేరు మండలాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి పునాది లాంటి వారని అందుకే ఆర్థికంగానే కాదు ఆరోగ్యంగా కూడా బలంగా ఉండాలని తెలి




పారు.గతంలో మహిళలను కుట్లు అల్లికలకే పరిమితం చేశారని కానీ ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు అవకాశం కల్పిస్తోందని వెల్లడించారు. మహిళలకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు అవసరమైన రుణాలు అందించడమే కాకుండా మహిళలను పారిశ్రామిక వేత్తలు తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తొడ్పాటు అందిస్తోందని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ఆడబిడ్డలకు ఒక అన్నలా, తండ్రిలా చీరలు అందించడం అదృష్టంగా భావిస్తున్నాని తెలిపారు. మహిళలు ఆర్థిక సాధికారతలో,అభివృద్ధిలోముందు వరుసలో ఉండాలని సూచిం చారు. డిఆర్ డివో శ్రీనివాస్, అడిషనల్ డిఆర్ డివో, తహసీల్దార్లు, ఎంపీడివోలు, డీపీఎం, ఏపీఎంలు, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్యల వివో లు, వివోఏలు, మహిళా సంఘాల అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సౌలభ్యం కోసం సహకారం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** ప్రభుత్వ జూనియర్ కళాశాలకు తనవంతు సహకారం తప్పకుండా అందిస్తానని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్‌గుప్తా అన్నారు. కాలేజి ప్రిన్సిపాల్ శైలజ, అధ్యాపక బృంధం విజ్ఞాపన మేరకు శనివారం గ్యాస్ సిలిండర్, పొయ్యి సెట్‌ను నవీన్‌గుప్తా తన సొంతంగా అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌గుప్తా మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం ఏదైనా అవసరం ఉన్న తన దృష్టికి వస్తే తప్పకుండా సమకూరుస్తానని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శైలజ మాట్లాడుతూ కాలేజి విద్యార్థులకు సాయంత్రం రాగి జావా అందించేందుకు గ్యాస్‌పొయ్యి అవసరం ఉందన్న విషయాన్ని నవీన్‌గుప్తా దృష్టికి తీసుకెళ్లామని, విద్యార్థుల సౌలభ్యం కోసం కళాశాలకు తనవంతు సహకారం అందించిన దాత నవీన్‌గుప్తాకు కళాశాల విద్యార్థులు, అధ్యాపకుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వారాల గణేశ్, ఇసారపు రాజు గౌడ్, బిస్కుంద అంజయ్య, కములయ్యగారి వెంకటేశ్, దేవనబోయిన కృష్ణ, లస్కర్ ఆంజనేయులు, ఇసుగారి అరుణ్‌స్వామి, బానురి శ్రీనివాస్‌గౌడ్, సద్దాం, షబ్బీర్, సోను, వర్రె మహేశ్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



# వితన చట్టంపై అవగాహన ఉండాలి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో నూతన విత్తనం చట్టం 2025 ముసాయిదాపై అవగాహన అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా వ్యవసాయశాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కే .శివప్రసాద్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నూతన విత్తనం చట్టం 2025 ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు ,నర్సరీ మొక్కలు అందుబాటులోకి తేవడం ,నకిలీ విత్తనాల నియంత్రణ విత్తనాల దిగుమతులు సరలీకరణ, అలాగే రైతుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యత నిచ్చినట్లు తెలిపారు. విత్తన నాణ్యత పైన నియంత్రణ ,వాణిజ్య సరళీకరణ, అలాగే ఉల్లంఘనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ చట్టంలో పలు నిబంధనలు చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ఆమెదించేముందు రైతులు,లబ్దిదారులు,పరిశ్రమల ప్రతినిధులు వంటి ప్రయోజనకారుల అభిప్రాయాలు సేకరించి వాటి ఆదారంగా ముసాయిదాలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత చట్టంలో పది ఆద్యాయాలు 48 విభాగాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం నోటిపై ,చేసిన విత్తన రకాలపైనే నియంత్రణ అదికారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోదన కేంద్రం బసంతపూర్ (చెరుకు) ప్రదాన శాస్త్రవేత్త, డాక్టర్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ కె.రాహుల్, విశ్వకర్మ తెలంగాణ మంజీర రైతు సమైఖ్య టీ వృథ్వీ రాజ్ తెలంగాణ రైతు రక్షణ సమితి కె. రాఘవేంద్రర్ రెడ్డి సీడ్ సర్టిపికేషన్ విభాగం పస్ట్ అండ్ డైరెక్టర్ ఎం శివప్రసాద్ హర్టికల్చర్ అధికారి టీస్ స్పందన వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన కాంగ్రెస్, సిపిఎం, బీఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పార్టీ సంస్థాగత నిర్మాణానికి చేస్తున్నకృషికి ఆకర్షితులై ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సారయ్య, నాయకులు బుచ్చయ్య, కొమురయ్య, యాదవరెడ్డి, వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెరుమాండ్ల వెంకటేశ్వర్లు సమక్షంలో 50 మంది బీజేపిలో చేరారు. వారికి బీజేపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి రానున్న ఎన్నికలలో బీజేపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. బీజేపిలో చేరిన వారిలో కొమురెల్లి, మారయ్య, పరుశ రాములు, సమ్మిరెడ్డి, కుమార్, సంపత్, మొయినుద్దీన్, రాజిరెడ్డి, యాదగిరి, కుమార్, బద్రి, రాజకుమార్, సోమన్న, తదితరులున్నారు.

# ఆధార్ ఆధారిత ఉచిత బస్ టికెట్ పరికరం

**ప్రజాపక్షం/కొండపాకః** జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని కీర్తన రూపొందించిన ఆధార్ ఆధారిత ఉచిత బస్ టికెట్ పరికరం ఇన్స్పైర్ రాష్ట్రస్థాయి ప్రదర్శనకు ఎంపికైంది.కండక్టర్ లేకుండానే మహిళలకు టికెట్ జారీ చేసే ఈ యంత్రం, మూడు గంటలలో మళ్లీ టికెట్ రాకుండా నియంత్రణ కలిగి ఉండడం ప్రత్యేకత.సిద్దిపేటలో జరిగిన ప్రదర్శనలో ఆకట్టుకున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రధానోపాధ్యాయులు విఠల్ నాయక్ అభినందనలు తెలిపారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని బీజేపి భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ అన్నారు. శనివారం బీజేపి తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై మండల సమావేశం ఏర్పాటుచేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలన్నారు. జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపి సత్తా చాటాలన్నారు. అదేవిధంగా ఈ నెల 6, 7 తేదీలలో కలెక్టరేట్ ముందు ప్రజా సమ్యలపై బీజేపి తలపెట్టిన సందర్భంగా మండలం నుండి అధిక సంఖ్యలో రైతులు యువత పాల్గొని విజయవంతం చేయాలన్నారు.మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి రామబ్రహ్మచారి, నాయకులు రాజ్, శ్రీనివాస్, వెంకటేష్, రాజేందర్, సాగర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

# మనీషా సిర్వికి అభినందనల పరంపర

**ప్రజాపక్షం/ గుమ్మడిదల :** సృజనాత్మకత ,శాస్త్రీయ దృక్పథం ప్రదిరిస్తు శ్రీ వివేకానంద ఉన్నత పాఠశాల గుమ్మడిదలలోని 10వ తరగతి విద్యార్థిని మనీషా సిర్వి ప్రతిష్టాత్మక ఇన్స్పైర్ మానక్ అవార్డ్స్ 2024–2025 రాష్ట్ర స్థాయి రౌండ్‌కు ఎంపికయ్యింది. ఈ జాతీయ కార్యక్రమం యువ ఇన్నోవేటర్ల నిజ జీవిత సమస్యలను గుర్తించి వాటికి ప్రాక్టికల్ పరిష్కారాలు రూపొందించడానికి ప్రేరిపిస్తుంది.



## మనిషా సృష్టించిన వినూత్న ఆలోచన

వృద్దుల కోసం బరువైన వస్తువులను శారీరక ఒతడి లేకుండా ఎత్తుకునే సులభమైన యాంత్రిక పద్దతి ,దాని ప్రాముఖ్యత సరళత ,సామాజిక ప్రభావం కారణంగా విస్తృతంగా ప్రశంసించబడింది. ఈప్రాజెక్టు వృద్దుల దైనందిన సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేకమైనది. వారికి స్వతంత్రత , భద్రత ను అందిస్తుంది. ఆమె డీజైన్ కేవలం శాస్త్రీ య నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా వృద్దుల అవసరాల పట్ల సున్నితత్వాన్ని కూడా ప్రతిభింబిస్తుంది. మనిషా విజయాన్ని గురిస్తూ స్కూల్ మేనేజ్మెంట్ గర్వం ,వ్యక్తం చేసింది. టీచర్లు ,ఇతర విద్యార్థులు ఆమెను అభినందిస్తూ ఆమె కృషి ప్రతిబద్ధత , సమస్య పరిష్కార నైపుణ్యాలను ప్రశంసించారు. అలాగే ఆమెకు రాష్ట్ర స్థాయి ,అంతర్జాతీయ స్థాయిలో విజయవంతంగా కొనసాగాలని శుభాకాంక్షలు తెలిపారు. మనిషా సిర్వి రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపిక కావడం స్కూల్ ,స్థానిక కమ్యూనిటీ గర్వాన్ని నింపిన సంఘటనగా నిలిచింది. ఇది ఇతర విద్యార్థులను వినూత్నత, శాస్త్రీయ అన్వేషణకు ప్రేరేపించేలా ఉందని పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ చిమ్ముల లత జైపాల్ తెలిపారు.

# యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే సిగాచి ప్రమాదం

**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** సమాచార హక్కు చట్టం ద్వారా పూర్తి ఆధారాలు సేకరించిన నవభారత్ నిరాణ్ యువసేన వ్యవస్థాపక అద్యక్షుడు మెట్టు శ్రీదర్ మాజీ మంత్రి హరీష్‌రావు సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు సత్తన్న ఆద్వర్యంలో అందజేత భాదితులకు న్యాయం జరిగేవిధంగా కృషి చేయాలని మెట్టు శ్రీదర్ కోరారు. సిద్దిపేట శాసన సభ్యులు ,మాజీ మంత్రి హరీష్‌రావును కలిసి నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీదర్ సిగాచి ఎంపెనీకి చెందిన సమాచారాన్ని అందించడం జరిగింది. మెట్టు శ్రీదర్ మాట్లాడుతూ 54 మంది మృతి కి సిగాచి యాజమాన్యం అధికారుల నిర్లక్ష్యమే కారణమని తెలపడం జరిగింది. గత ఏడు సంవత్సరాల సమాచారాన్ని సేకరించిన మెట్టు శ్రీదర్ ప్రతిసారి తనిఖీలు నిర్వహించిన అధికారులు హెచ్చరించిన కంపెనీ యాజమాన్యం పట్టించుకోలేదని కార్మికుల భద్రతను గాలికొదిలేసి లాభార్జన కోసమే పని చేసిందని తెలియజేశారు. కంపెనీల చట్టం కార్మిక చట్టం పైర్‌సెఫ్టీ నిబందనలను అతిక్రమించి కార్మికులకు కనీస సదుపాయల కల్పనలలో యాజమాన్యం విఫలమైందని, కంపెనీ యాజమాన్యాం పై చర్యలు తీసుకుని భవిషత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా సూచించాలన మెట్టు శ్రీదర్ కోరినట్లు తెలపడం జరిగింది.

# పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం

**ప్రజాపక్షం/బెజ్జంకి :** మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మానకొండూర్ ఎంఎల్‌ఏ డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్‌ఏ హజరై మహిళలకు చీరలను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం అనేక పథకాను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు.అందులో భాగంగా ఇప్పటికే ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయం,గృహ జ్యోతి కింద రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,ఐదు వందలకే గ్యాస్ సిలిండర్,సొంత ఇల్లు లేని మహిళలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తుందని అంతేకాకుండా ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులుగా ఎంపికైనా మహిళా గ్రూపు సభ్యులకు రెండు లక్షల మేర రుణ సదుపాయం కల్పిస్తుందని అన్నారు.అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా పారర్శకంగా పాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని కోరారు.అనంతరం మండలంలోని ఆయా గ్రామాల గ్రూప్ సభ్యులు 14 మంది మహిళలకు ఇన్సూరెన్స్ ద్వారా డబ్బులను అందించారు.ఈ కార్యక్రమంలో డిపిఎం విద్యాసాగర్,తహశీల్దార్ శ్రీకాంత్,ఎంపిడివో ప్రవీణ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,ఏఎంసి చైర్మెన్ పులి కృష్ణ,శ్రీనివాస్ రెడ్డి,బైర సంతోష్,గూడెల్లి శ్రీకాంత్,చెప్యాల శ్రీనివాస్,ప్రజా సంఘాల నాయకులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# గిరి'జనులకు' పాడి మెళకువలు

**ప్రజాపక్షం/అక్కన్నపేటః** లోడి సాంఘీక సేవా సంస్థ వారి నేతృత్వంలో గిరిజన పాడి రైతాంగానికి పశు సంపదపై అవగాహన సదస్సు నిర్వహించారు .గ్రామీణ ప్రజలకు స్వచ్ఛమైన పాల ఉత్పత్తులను అందించడం ద్వారా అనారోగ్య సమస్యలు దరిచేరవని లోడీ సంస్థ పాడి రైతాంగానికి వివరించారు.మహిళ పాడి రైతులను ప్రోత్సహించే దిశగా మానోస్ యూనిదాస్ సహకారంతో లోడీ సంస్థ డైరెక్టర్ ఫాదర్ సింగారెడ్డి ఇన్నారెడ్డి నేతృత్వంలో అక్కన్నపేట మండల పరిధిలోని గిరిజన పాడి రైతులకు శాస్త్రీయ పద్దతుల ఆధారంగాఆధునికపాడిపరిశ్రమలస్థాపనపైసూచనలుఅందించారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జేసి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి చేస్తున్న బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. తుదిదశ పనుల పురోగతిని సమీక్షిస్తూ నాణ్యతాపరంగా రాజీపడకుండా వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బతుకమ్మ కుంట అభివృద్ధి ప్రజలకు వాఃశాంతి, వినోదంతో పాటు అందమైన పర్యావరణాన్ని అందించేందుకు తోడ్పడనుందని, మున్సిపాలిటీ స్థాయి పర్యావరణ అభివృద్ధికి ఇది ముఖ్యమైన ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జనగామ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ డీఈ, ఏఈలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## జిఎన్ రెడ్డి హై స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/మరిపెడ :** మరిపెడ మండల కేంద్రంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని జి ఎన్ రెడ్డి హై స్కూల్ నందు చిన్నారి విద్యార్థులచే జాతీయ నాయకుల వేషధారణలో అలరించి అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. డి ఈ ఓ గా ఆరవ తరగతి విద్యార్థినీ రేఖ దాక్షాయణి , పి ఏ గా ఇషాంత్ రాజ్, ప్రిన్సిపాల్ గా బీ కార్తిక్, కరస్పాండెంట్ పీ శివ, ఇంచార్జ్ గా బాల్ని వేద్రశ్రీ, ఉపాధ్యాయులుగా సౌమ్య, ఆలియా, విన్మయిరెడ్డి, వర్షిత, పక్రుత్, స్నేహన్స్ సాక్షిత జయ సూర్య , ఫర్హిన్, జానీ పాల్గొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ జి ఎన్ రెడ్డి ప్రిన్సిపాల్ ధనలక్ష్మి ఇంచార్జ్ సత్యపతి ఉపాధ్యాయులు బోడ మౌనిక, సంధ్యారాణి మనీషా, హేమలత ,సుజాత, శైలజ పాల్గొన్నారు.

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

**ప్రజాపక్షం, తొర్రూరు :** ఎన్నో ఏండ్లుగా పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం తొర్రూరు పట్టణ జనరల్ సమావేశాన్ని సంఘం నాయకురాలు శోభ అధ్యక్షతన నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయని, వీటిని కొనుగోలు చేసి తినలేని పరిస్థితిలో పేదలు ఉన్నారని అన్నారు. జా తీయ గ్రామీణ ఉపాధి హామీ పనిలో రోజుకు వేత నం రూ.310 నిర్ణయించినా అమలు కావడం లేదన్నారు. ఉపాధి హామీలో 200రోజుల పని దినాలు పెంచాలని, కొలతలతో సంబంధం లే కుండా రోజు కూలి రూ.800లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏడు నెలలుగా పోరాడుతున్న ఇండ్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్రూంలను కేటాయించి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ఇంది రమ్మ ఆత్మీయ భరోసాను ఎలాంటి నిబంధనలు లేకుండా భూమిలేని గ్రామీణ పేదలందరికి వర్తింపజేయాలని అన్నారు.

## హుస్నాబాద్ జూనియర్ సివిల్ కోర్టు తరలింపు విరమించుకోవాలి

అర్డీవో కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలోని అందరికి అందుబాటులో ఉంటు విశాలమైన ప్రాంగణంలో నిర్మింతమైన హుస్నాబాద్ జూనియర్ సివిల్ కోర్టును కొత్త కోర్టు భవన నిర్మాణంలో పేరుతో వేరే చోటికి తరలించడం వెంటనే మానుకోవాలని హుస్నాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు పార్టీ నాయకులతో కలిసి శనివారం అర్డీవో కార్యాలయంలో ఏ ఓ అధికారారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శంకర్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధి పేరిట ప్రజలకు సౌకర్యాంగా ఉన్న కోర్టు ను దూరం చేయడం సరికాదని , పట్టణంలోని అందరికి అందుబాటులో ఉంటు కక్షిదారులకు అధికారులకు న్యాయవాదులకు అందరికి అందుబాటులో ఉన్నటు వంటి విశాలమైన ప్రాంగణంలో కోర్టు ఉన్నప్పటికిని అధనంగా మరో కోర్టును కూడ నిర్మించుకోనేందుకు( ఎకరం) 1 . 33 గుంటల స్థలం ఉన్న ఈ లాంటి ప్రాంగణం నుండి ప్రజలకు అసౌకర్యంగా ఉండే ప్రదేశంలోకి తీసుకుపోడం సరెంది కాదని అన్నారు. మన జిల్లా కేంద్రం మైన సిద్దిపేటలో 27 గుంటల్లో అలాగే హుజురాబాద్ 30 గుంటల్లో నిర్మించిన భవనాల కన్న ఇక్కడ స్థలం ఎక్కువ ఉన్న స్థానిక ప్రజాప్రతి నిధులు వారి స్వలాభం కోసం ప్రజలకు అందుబాటులో లేని ప్రదేశానికి మార్చడం సరికాదని ఇప్పటికే పట్టణ నడి బోడ్డున ఉన్న తహశీల్దార్ కార్యాలమంను ఐ ఓ సి భవనాల పేరుతో ప్రజలకు అందుబాటులో లేకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులే పడుతున్నారని గుర్తు చేశారు. పట్టణంలో పలు కార్యాలయాలు ఉంటేనే పట్టనం అభివృద్ధి వెగంగా ఉంటుందని అన్నారు. ఇప్పటికైన కోర్టు తరలింపు ను వివమించుకోవాలని లేకుంటే బిజెపి పార్టీ వైపునుండి అందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విద్యాసాగర్‌రెడ్డి, గాదాసు రాంప్రసాదు, రాజెందర్, చారీ, లక్ష్మయ్య, అరున్, బొప్పిశెట్టి సాయిరాం, అనంతస్వామి, శ్రీనివాస్, నరేశ్, శారద, శ్రీకాంత్, రాజు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగులను చిన్నచూపు చూస్తున్న జిల్లా అధికారులు

డిఫరెంట్లీ ఎబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం దివ్యంగ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు అనేక రకాల సదుపాయాలు కల్పిస్తున్న కూడా ములుగు జిల్లా డిడబ్ల్యుడి డిఈఓ ఏంఈఓ ఆఫీసులలో అధికారులు దివ్యంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల వేతలను పట్టించుకోకుండా చిన్న చూపు చూస్తున్నారని నిమ్మకు నీరెత్తినట్టుగా ఉంటున్నారని డిఫరెంట్లీ ఎబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గడ్డం శ్రీనివాసు మాట్లాడుతూ, మన ములుగు జిల్లాలో అధికారులకు దివ్యంగ ఉద్యోగులు ఏదైనా సమాచారం కోసం అప్లికేషన్ పెడదామని కార్యాలయాలకు వెళ్తే మాకు తెలియదు మాకు సమాచారం లేదు రాష్ట్రానికి తెలుసు రేపు రాపో తర్వాత రాపో అని ఇలా తప్పించుకునే నానవేసే దొరణి చేస్తు దివ్యంగా ఉద్యోగులను చిన్న చూపు చూస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిడబ్ల్యూడి డిఈఓ ఏంఈఓ శాఖలు అలాగనే పనిచేస్తున్నాయి ప్రస్తుతం డీడబ్ల్యూడి శాఖలో దివ్యాంగుల శాఖ రాష్ట్ర సమాచారం కోసం స్టేట్ లింకు పెట్టమంటే శాఖ అధికారి తుల రవి, నాగేందర్ అనే అధికారులు ఎటువంటి సమాచారం లేకుండా తప్పించుకునే ధోరణి చేస్తున్నారు. అదే విధంగా గతంలో డిఈఓ శాఖలో మా రాష్ట్ర జిల్లా లెటర్ ప్యాడ్ తో మా సంఘం పూర్తి సమాచారంను ఇచ్చిన కూడా జిల్లా ఉపాధ్యాయ సంఘాల సమావేశానికి మాకు ఆహ్వానం రాలేదు. దివ్యాంగ ఉపాధ్యాయులు స్థానిక ఎలక్షన్ డ్యూటీ మినహాయింపు చేయమని ఎంఈఓ కు లెటర్లతో సహా ఇచ్చిన కూడ ఇది చెల్లుబాటు కాదు అని కార్యాలయంలో మమ్ములిని అవహేళన చేస్తున్నారు. కావున దయచేసి జిల్లా కలెక్టర్ పైన తెలిపిన విషయమును సమావేశమునకు ఆహ్వానం పలుకుతూ దివ్యాంగులకు ఎలక్షన్ డ్యూటీ మినహాయింపు ఇస్తూ తగు న్యాయం చేయాలని కోరుతున్నాం. కోశాధికారి తీగల రజిత, వెంకటేశ్వర్లు, రఘు, నరేందర్ రెడ్డి, వెంకట, నరేష్, పటాన్, ఆస్మా బేగం, శశిధర్ రెడ్డి, సుదర్శన్, రమేష్ పాల్గొన్నారు.

# 'హలో గౌడచలో సూర్యాపేట'

కెజికెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల ఈశ్వరయ్య గౌడ్

**ప్రజాపక్షం/మంగపేట:** తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల సమస్యపై ఈనెల 28 న సూర్యాపేటలో జరిగే కల్లుగీత రణభేరి బహిరంగ సభకు తరలిరావాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర జిల్లా కమిటీ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో చలో సూర్యాపేట బహిరంగ సభ పోస్టర్ కరపత్రాలను ములుగు జిల్లా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గాజుల ఈశ్వర్ గౌడ్, రంగు సత్యనారాయణ గౌడ్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై న్యాయమైన హక్కుల కొరకు ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలపై గీత కార్మికులందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ ఈనెల 28 న జరిగే చలో సూర్యాపేట బహిరంగ సభ కు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/మంగపేట/ఏటూర్ నాగారం :** మండలంలో నిరుపేద ప్రజలు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పార్టీ నుండి అండదండలు పొందేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. తెలంగాణ మంత్రి ధనసరి సీతక్క ఆదేశాలమేరకు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు శనివారం ఏటూరు నాగారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన జనగాం బుచ్చయ్య ఇటీవల మృతి చెందడంతో దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి కాంగ్రెస్ పార్టీ తరుపున 50 కెజీల బియ్యం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈర్సవడ్ల వెంకన్న, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్, మండల నాయకులు ఉమ్మనేని రమేష్, గంపల శివ కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు మామిడి రాంబాబు, కందుకూరి రతన్, పడిదల హన్మంత్, కొండగొర్ల రాంబాబు, సునారికాని శ్రీను, జనగాం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ల అమలు ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల కార్మికుల హక్కులకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న ఆ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల సోమన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీఐటియూ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ప్లే కార్డ్స్‌తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు నవంబర్ 21 నుండి అమలు చేయాలని నిర్ణయించడం తగదన్నారు. వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు అంబటి సోమయ్య, వెంకన్న, సమ్మయ్య, భాస్కర్, రాజు, యాకయ్య, సోమయ్య, శ్రీను, శోభన్, విష్ణు, మైబు, తదితరులు పాల్గొన్నారు.

### పనులు నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఇందిరా మహిళ శక్తి ఫంక్షన్ హాల్ పనులను నిర్దేశిత కాల వ్యవధిలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ఆదేశించారు. శనివారం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిర మహిళా శక్తి ఫంక్షన్ హాల్ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రగతి, నాణ్యత, ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే సౌకర్యాలపై సమీక్ష నిర్వహిస్తూ, పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట అధికారులు, న్నారు.

## కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఇజ్జగిరి దేవేందర్



**ప్రజాపక్షం/కమలాపూర్:** హన్మకొండ జిల్లా శాలివాహన కుమ్మరి సంఘం నూతన అధ్యక్షుడిగా కమలాపూర్ మండలం దేశరాజుపల్లి కి చెందిన ఇజ్జగిరి దేవేందర్ ప్రజాపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమ్మరి బాలకృష్ణ ప్రజాపతి ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. దేవేందర్ ప్రజాపతి కుమ్మరి సమాజ అభివృద్ధికి చేసిన కృషిని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు బాలకృష్ణ ప్రజాపతి తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఇజ్జగిరి దేవేందర్ ప్రజాపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అ ధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షుడు కుమ్మరి బాలకృష్ణ ప్ర జాపతి, రాష్ట్ర సలహాదారులు, తొలి రాష్ట్ర ఎంబిసి కార్పొరేషన్ చైర్మ న్ తాడూరి శ్రీనివాస్ ప్రజాపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉరిటి వెంక ట్రావు ప్రజాపతి, ప్రధాన కార్యదర్శి లెలిజాల పావని, ప్రజా పత లకు, నాయకులకు, కులబాం ధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కందికొండ వేణుగోపాల్ ప్రజాపతి, రాష్ట్ర నాయకులు ఆవునూరి రామ్మూర్తి ప్రజాపతి, కుమ్మరి యాదగిరి ప్రజాపతి, నాంపల్లి ప్రభాకర్ ప్రజాపతి, రాజేందర్ ప్రజాపతి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి, వేములపల్లి కవిత ప్రజాపతి, చిత్తరంజన్ ప్రజాపతి, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, పీఎం నరేంద్ర మోదీ 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి 2020లో నాలుగు లేబర్ కోడ్స్‌ను అమలు ఉత్తర్వులను జారీ చేయడం దుర్మార్గమైన చర్య అని కావున వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీలో పిలుపులో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద లేబర్ కోడ్ ఉత్తర్వుల పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడుతూ నరేంద్రమోదీ ప్రభుత్వం కార్మికుల హక్కులను అనచివేసేవిధంగా 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందని 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్‌లలో పొందుపరిచిందని విమర్శించారు. ఇప్పటికైనా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు.

## లక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయం

పేదింటి పెళ్లికూతురు కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/గజ్వేల్:** లక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతుండగా, శనివారం పేదింటి పెళ్లికూతురు కుటుంబానికి క్వింటాలు బియ్యం అందజేసినట్లు సంస్థ చైర్మన్ మర్కంటి కనకయ్య ముదిరాజ్ పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 3వ వార్డుకు చెందిన గుజ్జ లావణ్య పేదరికం అనుభవిస్తుండగా, ఆమె కూతురు పెళ్లికి తన వంతు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో 3 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, యూత్ అధ్యక్షులు కాటు కళ్యాణ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వమే.. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి పంపిణీ చేయాలి

ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను అప్పుల పాలు చేయకుండా ప్రభుత్వమే ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. కాగా అధికారుల పర్యవేక్షణ కరువైందని, దీంతో కొంతమంది లబ్ధిదారులు నిర్మాణం చేసుకున్నప్పటికీ ప్రభుత్వం విధులు కేటాయించడం లేదని ఆరోపించారు. అరచేతిలో వైకుంఠం చూపించడం కాకుండా, ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలిపారు. ఇంటి నిర్మాణానికి రూ 15 లక్షలు ఖర్చు అవుతుండగా, నామమాత్రపు నిధులు మంజూరీ చేసి చేతులు దులుపుకుంటున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిమెంటు, ఇసుక, ఇనుము ధరలు పెరగడంతో పాటు కూలీల కొరత తీవ్రంగా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో నేతలు దేవి రవీందర్, బెండ మధు, నూనె కుమార్, దుర్గయ్య, అనంతుల ప్రశాంత్, అమరేందర్, భద్రప్ప, స్వామి, అహ్మద్, ఐలయ్య, మంచాల శ్రీనివాస్, ఎల్లం, జిర్ర రాజు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌కు స్వాగతం పలికిన కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/గజ్వేల్:** ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గజ్వేల్ చేరుకోగా, జిల్లా కలెక్టర్ హైమావతి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి, ఆర్డిఓ చంద్రకళ, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, విజయమోహన్, శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, పట్టణ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొనగారి రాజు, రాములు గౌడ్, మజీద్ కమిటీ చైర్మన్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

సిడబ్ల్యుసి చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి




**ప్రజాపక్షం, తొర్రూరు :** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన చట్టంలో భాగంగా తొర్రూరు పట్టణ కేంద్రంలో బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ, బేటీ బచావో బేటీ పడావో నినాదాలు చేస్తూ బస్టాండ్ సెంటర్‌లో మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగవాణి మాట్లాడుతూ ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయడం చట్టవిరుద్ధమని అన్నారు. బాల్య వివాహాలు చేసి బాలికల బంగారు భవిష్యత్తును నాశనం చేయవద్దని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ కమలాదేవి, లయన్స్ క్లబ్ సేవా తరుణి ప్రెసిడెంట్ శ్రీదేవి, శారద, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, మండల లీగల్ సర్వీస్ సభ్యులు, వైద్యాధికారులు, ఆశాలు, పోలీస్ సిబ్బంది, సఖి సభ్యులు, మహిళా సాధికారత కేంద్రం స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సహకార సొసైటీ అభివృద్ధికి ఎంతో కృషి చేశా

సిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు



**ప్రజాపక్షం, తొర్రూరు :** సహకార సంఘం అభివృద్ధి కోసం నిరంతరం ఎంతో కృషి చేశానని తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు అన్నారు. శనివారం కోర్టు తీర్పు అనంతరం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రసాదరావు మాట్లాడుతూ తొర్రూరు సహకార సంఘం గతంలో సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పుడు సొసైటీలో రెండు కుర్చీలు తప్ప ఏమి లేకుండా ఉన్న సొసైటీని నేడు నూతన భవనంతో పాటు గోడౌన్, వ్యాపార కోసం ఫర్టిలైజర్ షాపును నిర్వహిస్తూ రైతులకు రెండు కొనుగోలు సెంటర్లు ఉన్న సొసైటీకి నేడు 25 కొనుగోలు సెంటర్లు ఉండే విధంగా కృషి చేసి రైతులకు ఎలాంటి లాభం లేకుండా యూరియా బస్తాలు రూ.266లకే యూరియా బస్టాండ్ అందిస్తూ రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. తొర్రూరు సొసైటీలో ఎలాంటి అవినీతి జరగలేదని జరిగినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావును డైరెక్టర్లు శాలువాతో సత్కరించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో సీఈఓ వెలుగు మురళి, డైరెక్టర్లు జనార్ధన్‌రాజు, టీకునాయక్, మేరుగు ప్రకాశ్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కనీస వేతనాల సాధన లక్ష్యంగా సిఐటియు రాజిలేని పోరాటం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడుదాం

సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

**ప్రజాపక్షం/గూడూరు;** కనీస వేతనాల సాధననే లక్ష్యంగా సిఐటియు రాజీలేని పోరాటం చేస్తుందని కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ పిలుపునిచ్చారు.శనివారం హహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఎండి మొహిద్దిన్ పగిడపాల తిరుపతమ్మ అధ్యక్షతన సిఐటియు గూడూరు కొత్తగూడ గంగారం మండలాల ఉమ్మడి జనరల్ బాడి సమావేశం జరిగింది.ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని అన్నారు.కార్మికులు త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 గంటల విధానాన్ని తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారని అందులో భాగంగానే నూతన లేబర్ పాలసీని ప్రకటించిందని విమర్శించారు.లేబర్ కోడ్ అమలు కోసం విడుదల చేసిన నోటిఫికేసన్ పై రద్దు చేయాలని కనీస వేతనాలు సాధనకే కార్మికుల ఐక్యపోరాటలకు సిద్ధం కావాలని ఆయన పిలుపు నిచ్చారుఈసందర్భంగా 28 29 తేదీల్లో సిఐటియు జిల్లా నాలుగో మహాసభలు మరిపేడలో జరుగుతున్నాయని ఈసభలకుభారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.17 మందితో సిఐటియు గూడూరు మండల కమిటిని 15 మందితో కొత్తగూడ గంగారం మండలాల ఉమ్మడి కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గూడూరు మండల కన్వీనర్‌గా పేరుషోత్తం కొత్తగూడ గంగారం మండలాల ఉమ్మడి కన్వీనర్‌గా పగిడిపాల తిరుపమ్మ సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రకటించారు. రాజమౌళి శ్రీశైలం జిల్లా నాయకులు పాల్గోన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వాలు పెద్దపీట వేయాలి

బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్

**ప్రజాపక్షం/గూడూరు;** గ్రామాల అభివృద్ధికి ఐటిడీఏ నిధులతో ప్రభుత్వాలు పెద్దపీట వేయాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాంబాబు నాయక్ అన్నారు. శనివారం ములుగు జిల్లా ఐటీడీఏ ఎటునాగారంలో పివో కార్యాలయంలో మహబూబాబాద్ జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలకు ఐటిడిఏ ద్వారా నిధులు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో చాలా గిరిజన ప్రాంతాలు ఉన్నాయని ఇప్పటివరకు రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.గ్రామాలకు ఐటిడిఏ నిధులతో ఏర్పాటు అవుతున్న రోడ్డు ఇప్పటికి పూర్తి కాలేదని వాటిని త్వరగా పూర్తి చేయాలన్నారు. అడవిని నమ్ముకుని జీవించే గిరిజన రైతులు మహబూబాబాద్ జిల్లాలోనే ఎక్కువగా ఉన్నారని వారికి కావాల్సిన పరికరాలను అందించాలని అన్నారు.ప్రతి గ్రామంలో పీసా చట్టం కమిటి వేసి చట్టాన్ని అమలు చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ నెంబర్ మెరుగు మల్లయ్య గౌడ్ రమేష్ నాయక్ సధీర్‌నాయక్ బాలునాయక్ తదితరలు పాల్గోన్నారు.

## గిరిజన పోరాటయోధుడు బిర్సా ముండా

సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామయ్య

**ప్రజాపక్షం/గూడూరు;** గిరిజన పోరాటయోధుడు బిర్సాముండా అని సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో బీర్సా ముండా 150 వ జయంతి వేడుకలు సామాజిక అధ్యయన వుదిక ఆద్వర్యంలో గూడూరు మండల ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామయ్య మాట్లాడుతూ భారతీయ ఆదివాసీ స్వాతంత్ర సమరయోధులు జానపద నాయకుడు బిర్సాముండా అని అన్నారు.ఈయన ముండ గిరిజన జాతీకి చెందిన వాడని 19వ శతాబ్దంలో చివరి రోజుల్లో నేటి బీహార్ జార్ఖండ్ ఆధునిక ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో గిరిజన మిలినియర్ ఉద్యమానికి సారథ్యం వహించాడని అన్నారు.22 ఏళ్ల వయసుతోనే 1890 లో బ్రిటిష్‌పై యుద్ధం ప్రకటించారని గుర్తు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యాక్షుడు వెంకన్న ఉపాధ్యాయులు కృష్ణమూర్తి పోచాలయ్య అరుణ జయశ్రీ విజయ పద్మ యమునా విధ్యార్థిలు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో గురువారం రోజున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడగా వరంగల్ ఎంజీఎంలో చికిత్స పోందుతూ మృతి చెందాడు వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం ఏపూర్ గ్రామానికి చెందిన ఇస్లావత్ జవహర్లాల్ తన టీవీఎస్ ఎక్సెల్ పై టిఎస్ 03ఈఎచ్ 1453 వాహనంపై గూడూరుకు వచ్చి తిరిగి తన గ్రామానికి వెళ్లె క్రమంలో బ్రాహ్మణపల్లి నుండి ఏపూరు వైపు ఎన్‌ఎచ్ 365 రోడ్డు దాటుతుండగా తనకి ఎదురుగా వచ్చిన హోండా యాక్టివ్ టిఎస్ 36 2270 వాహనం ఢీకొనగా తీవ్ర గాయాలయ్యాయి వెంటనే అతని మహబూబాబాద్ జిల్లా ధరణి హాస్పిటల్ తీసుకెళ్లి చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కొరకు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా శనివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో చికిత్స పోందుతూ మృతి చెందాడు ఈమృతిపై మృతుడు కుమారుడు ఇస్లావత్ రాజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వాహనం నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని గూడూరు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు.

## గూడూరు ఎఒ అబ్దుల్ మాలిక్‌ను శాలువాతో సత్కరించిన వెంకన్న

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గూడూరు మండల అగ్రికల్చర్ అబ్దుల్ మాలిక్‌ను గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకన్న శాలువాతో సత్కరించారు. శనివారం ఏవో అబ్దుల్ మాలిక్ జన్మదిన సందర్భంగా ఆయనను కార్యాలయంలో కలుసుకోని ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ంలోని ఎంతో మంది రైతులకు అండగా ఉంటు పంట నష్టం జరిగినప్పుడు రైతుల పక్షాన ప్రనభుత్వానికి వివరాలను వెల్లడిస్తున్న ఏవో అబ్దుల్ మాలిక్ మరిన్ని పుట్టిన రోజు వుడుకలు చేసుకొవాలని కోరుకున్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి మంగ నరేష్ తదితరలు పాల్గోన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పరిహారంలో జాప్యం రైతుల్లో ఆందోళన

**ప్రజాపక్షం/సంగెం :** గీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రకటించిన పరిహారం ఇంకా పూర్తిగా అందకపోవడంతో సంబంధిత ప్రాంతాల్లో రైతుల్లో ఆందోళన వ్యాపిస్తోంది. భూముల స్వాధీన ప్రక్రియ వేగంగా జరుగుతున్నప్పటికీ, పరిహారం జారీ ప్రక్రియ మాత్రం నత్తనడకన సాగుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఈ హైవే నిర్మాణం వలన చింతలపల్లి, సంగెం, తిమ్మాపూర్, తీగరాజుపల్లి గ్రామాల పరిధిలో భూములు స్వాధీనపరుచుకుంటున్నారు. మొత్తం 308 మంది రైతుల్లో 230 మందికి మాత్రమే ఇప్పటివరకు డబ్బులు జమ కాగా, మిగతా 78 మంది రైతుల పరిహారం ఫైల్స్ పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. కొంతమంది రైతుల వద్ద లోన్ క్లియరెన్స్, పేరుల మార్పులు, పాత పాసుబుక్స్ సమస్యలు ఉండగా, మరికొందరికి సర్వే డేటాలో పొరపాట్లు ఉన్నట్లు సమాచారం.భూమి కోల్పోయాము ఆదాయం ఆగిపోయింది కానీ పరిహారం రావడం లేదు అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్ట్ పనులు సాగుతున్నాయి కానీ తమ జీవనాధారం దెబ్బతిన్నదని ఫిర్యాదు చేస్తున్నారు.

# మా గ్రామ రైతులకు రుణమాఫీ చేయాలి

## మంత్రికి ఘనాపూర్ పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి వినతి



**ప్రజాపక్షం/కొల్చారం:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ చిన్నా ఘన్‌పూర్ కు రైతులకు వర్తించలేదని పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. రుణమాఫీ కార్యక్రమం రైతులకు ఎంతో మేలు జరిగే విధంగా ఉందని భావించిన చిన్నగనాపూర్ పిఎసిఎస్ సంఘంలో 610 మంది సభ్యులు ఉండగా ఇందులో 121 మందికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని అధికారులు నివేదిక తయారు చేశారు. ఇంతవరకు చిన్నగనాపూర్ పీ ఎస్ సి ఎస్ సంఘంలో ఒక్కరికి కూడా రుణ మాఫీ కాలేదని పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి వాపోయారు. చిన్న గణపూర్ పిఎసిఎస్ సంఘ సభ్యులకు రుణ విముక్తి చేయాలని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామికి రుణమాఫీ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ జాగృతిలో బిసి నాయకుల చేరిక

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** తెలంగాణ జాగృతిలో పలువురు బీసీ నాయకులు చేరారు.మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామానికి చెందిన పూట్ల రమేష్ ముదిరాజ్ మెదక్ ఎంపీ కంటెస్టెంట్ తన సహచరులు సుమారు 25 మంది సభ్యులతో కలిసి హైదరాబాదులోని జాగృతి క్యాంపు కార్యాలయంలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో శనివారం జాగృతిలో చేరారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనుక్షణం కవిత చేస్తున్న పోరాటానికి మద్దతుగా అన్నారు. బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ను వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి సందర్శించడం జరిగింది.రైతులు ధాన్యం సెంటర్లలో నాణ్యతా ప్రమాణాలను పాటించి మద్దతు ధరను పొందాలని రైతులకు సూచించడం జరిగింది. అనంతరం తిప్పనగుల్ల గ్రా మంలో మొక్కజొన్న పంటను పరిశీలించడం జరిగింది. పాక్స్ సీఈఓ, మౌనిక రైతులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల కష్టాన్ని గౌరవించాలి

**ప్రజాపక్షం/కొమురవెల్లి:** మత్స్యకారుల కష్టాన్ని గౌరవించాలని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, పేద కుటుంబాల ఆర్థిక స్థితిని బ లోపేతం చేయడంలో చేపల పెంపకం, చేప పిల్లల పంపిణీ కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.జీవనాధారంగా మత్స్య వృత్తిని ఆశ్రయించి కష్టపడుతున్న గంగపుత్రులు, బెస్తలు, గుండ్లలు, ముదిరాజ్ సమాజాలకు అందరికి పపంచ మత్స్య కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.నూతన సాంకేతికత, మౌలిక వసతులు, మార్కెట్ అవకాశాలు కల్పిస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందన్నారు.

# సిర్గాపూర్ పోలీసు స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**ప్రజాఫక్షం/ సంగారెడ్డి :** సిర్గాపూర్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ ఆకస్మికంగా శనివారం నాడు తనిఖీచేసారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ ఆవరణలో పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డ్‌లను తనిఖీ చేస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేయాలని ,ప్రతి గ్రామాన్ని సందర్శించి మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు ఆన్లైన్ మోసాల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎస్ హెచ్‌ఓకు సూచనలు చేయడం జరిగింది. సరిహద్దు ప్రాంతాల నుండి ప్రభుత్వ నిషేదిత గంజాయి ,అక్రమ మద్యం, అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్‌లను నిర్వహిస్తూ నిఘా కట్టుదిట్టం చేయాలన్నారు. సరిహద్దు ప్రాంతాలలో ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఆన్లైన్ మోసాలు ,బెట్టింగ్ యాప్స్ ,రోడ్డు ప్రమాదాలు నివారణకై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని యస్.హెచ్.ఓకు సూచనలు చేశారు.

# విద్యతో ప్రపంచాన్ని సైతం జయించవచ్చు..

## స్వేరోస్ సీనియర్ నాయకులు బోనగిరి ప్రభాకర్



**ప్రజాపక్షం/బెజ్జంకి:** విద్యతో ప్రపంచాన్ని సైతం జయించవచ్చని స్వేరోస్ సీనియర్ మాజీ జిల్లా అధ్యక్షులు బోనగిరి ప్రభాకర్ అన్నారు.ఆర్.ఎస్ ప్రవీన్ కుమార్ ఐపిఎస్ (రిటైర్) జయంతిని ఈ నెల 23న పురస్కరించుకోని స్వేరోస్ నెట్‌వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేష్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రతిజ్ఞా దివాస్ వారోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోనగిరి ప్రభాకర్,మోట్ల శంకర్‌లు హాజరై పాల్గొన్నారు.ఈ సంధర్భంగా నా స్వప్నంనా లక్ష్యం అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని చదవాలని విద్యతో ప్రపంచాన్నే జయించవచ్చని అన్నారు.తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి చదువులో ముందంజ ఉండే విధంగా శ్రద్ద చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్స్‌పల్ దేవస్వామి,ఉపాధ్యాయులు,స్వేరోస్ జిల్లా ఉపాధ్యక్షులు చిలుములు మోహన్,కామ శ్రీనివాస్,శంకర్,విద్యార్థులు,తల్లింద్రులు తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామాలపై సమగ్ర విచారణ జరగాలి

## సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి అమలు పక్రియలో సాదా బైనామాలను పట్టాలుగా మార్చే సందర్భంలో సరైన మార్గ దర్శకాల ప్రకారం సమగ్ర విచారణ నిర్వహించి సదరు వ్యక్తి పేరున పట్టా అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టు దయానందారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధరణి స్థానంలో భూభారతి అమలు స్వాగతించాల్సిన అవసరమున్నప్పటికీ సాదాబైనామాల పట్టామార్పుతో కొంతమంది మద్య దళారులు సంబంధిత రైతులను పైరవీల పేరుతో మోసం చేసే అవకాశాలు కానిపిస్తున్నందున అధికారులు సమన్వయంతో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి సంఘటనలపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. అలాగే గత ప్రభుత్వంలో సాదాబైనామాలకు అవకాశం ఇచ్చి కొంతవరకు సమస్యకు పరిష్కారం చేసినప్పటికీ ఇప్పటికీ విక్రయించిన వారి పేరునే భూ కార్డులు చూపిస్తున్నందున వాటిపై విచారణ నిర్వహించి కొనుగోలు చేసిన రైతులకు న్యాయం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. ప్రస్తుతం భూముల రేట్లు అధికంగా పెరగటంతో గతంలో సాదా బైనామాలపై భూమి కొనుగోలు చేసిన రైతులకు పట్టాలవుతాయన్నా ఆశతో ఉన్నందున ప్రభుత్వం సాదా బైనామాల అమలుకు నిర్దిష్టమైన మార్గదర్శకాలు జారి చేయాలని డిమాండ్ చేశారు. జగదేవ్‌పూర్ మండలంలో కొన్ని గ్రామాలలో పేద రైతులు గత కొన్ని సంవత్సరాల క్రితం భూ స్వాములు, జాగీరు దారుల నుండి సాదా బైనామాల ద్వారా భూములు కొనుగోలు చేసిన గత ప్రభుత్వంలో ఆర్ఓఆర్ ద్వారా పట్టా మార్పిడి చేసుకున్నప్పటికీ రికార్డుల్లో మాత్రం పేరు మార్పిడి జరుగాక ఇబ్బందులు ఏదుర్కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తొందురు నర్సింహారెడ్డి,గ్రామ కార్యదరి భిక్షపతి, నాయకులు ఎల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

## వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య

**ప్రజాపక్షం/హనుమకొండ :** మహిళా స్వయం సహాయక సం ఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కానుక ఇందిరా మహిళా శక్తి చీరలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యఅన్నారు. హనుమకొండలోని డిసిసి బ్యాంక్ ఆవరణలో, హరిత కాకతీయ హోటల్ లో జరిగిన హన్మకొండ, వరంగల్ జిల్లాలలోని వర్ధన్నపేట నియోజకవర్గం పరిధి మహిళలకు ఇందిరా మ హిళా శక్తి చీరల పంపిణి కార్యక్రమంలో దేవాదాయ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ నుండి పాల్గొని వర్చువల్‌గా ప్రారంభించగా, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ఎంపీ కావ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..దేశ ప్రగతి మహిళల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రా ష్ట్రంలో కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడమే కాకుండా మహిళలను పారిశ్రామిక వేత్తలు తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తొడ్పాటు అందిస్తోందని తెలిపారు. చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టీఎస్ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డిఏలు రామ్ రెడ్డి, శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మహిళ సంఘలా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మెదక్ జిల్లా ఫన్సింగ్ జట్టుకు కోచ్‌గా ఎస్ ప్రవీణ్ పి.డి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఈనెల 22 నుండి 24 వ తేదీ వరకు పాఠశాల క్రీడా సమాఖ్య తెలంగాణ ఆధ్వర్యంలో జెడ్‌పిహెచ్‌ఎస్ నెల్లికుదూర్ మహబూబాబాద్ జిల్లా లో జరగనున్న రాష్ట్రస్థాయి 14 మరియు 17 సంవత్సరాల లోపు బాల బాలికల ఫన్సింగ్ పోటీలకు ఉమ్మడి మెదక్ జిల్లా జట్టుకు కోచ్ గా ఎస్ ప్రవీణ్ ఎంపికయ్యారు. నిజాంపేట్ మండలం, నిజాంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి.డి. గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ఎంపిక పట్ల జిల్లా విద్యాధికారి శ్రీమతి విజయ సహకరించిన ఎ.స్జీ.ఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.నాగరాజు పి.డి. కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ శిబిరంతో విద్యార్థులలో మంచి ప్రవర్తన

## జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

## జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఎన్ఎస్ఎస్ శిబిరంలో నేర్చుకున్న విషయాల్లో విద్యార్థులలో మంచి ప్రవర్తన కనబడుతుందని మెదక్ జిల్లా అదనపు ఎస్పి మహేందర్ అన్నారు. గత వారం రోజుల నుండి మల్లంపేటలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. శనివారం శిబిరం ముగింపు సందర్భంగా అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ప్రశాంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ శిబిరంలో గ్రామ సర్వే. శ్రమదానం, సంస్కృతిక కార్యక్రమాలు ఆరోగ్య శిబిరం అవగాహన కార్యక్రమాలు అద్భుతంగా నిర్వహించారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మాధవి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జూలకంటి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# క్రీడకారులను అభినందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాఫక్షం/ పటాన్‌చెరు :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన పటాన్చెరు విద్యార్థులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. పటాన్చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన వీరారెడ్డి కూతురు పట్లోళ్ల ఆర్యన్‌రెడ్డి, తీర్థ అనే విద్యార్థులు ఇటీవల వికారాబాద్ లో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి పుట్ బాల్ సెలక్షన్స్ లో పాల్గొని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనవారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలని అభిలాషించారు. పటాన్చెరు సిఐ వినాయక్‌రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అద్యక్షులు హనుమంత్‌రెడ్డి ,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి ,ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

# మహిళలకు చీరల పంపీణీ

**ప్రజాపక్షం/చేర్యాల:** సిద్దిపేట జిల్లా జనగామ నియోజకవర్గం చేరియల్, కొమురవెల్లి, మద్దూర్, దుల్మిట మండలాల మహిళలకు చేరియల్ రేణుక గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ఇంద్ర మహిళ శక్తి పథకం భాగంగా స్వయం సహాయక గ్రూపుల మహిళలకు జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి చీరల పంపీణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బతుకమ్మ పండుగకు బతుకమ్మ చీరలు సమయానికి అందించబడుతుండేవని ఆయన గుర్తు చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చీరలను కేవలం డ్వాక్రా సంఘాల మహిళలకు మాత్రమే కాకుండా రాష్ట్రంలోని ప్రతి మహిళలకు సమానంగా అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామలం కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మొత్తం 119 కళ్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపీణీ చేశారు.

